# మేల్కొన్న మానవత్వం

—బేతంచర్ల

చూస్తూవుండగానే ప్రశాంత వాతావరణం భయంకరంగా మారింది నలువైపులనుండి నల్లగా మబ్బులు పందెం వేసికొన్నట్లు పరుగెత్తసాగాయి పందిళ్ళు వేసినట్లు నీలిగగనాన్ని నింపేశాయి. చిమ్మచీకటి కృష్ణపక్షంనాటి అమావాస్య అర్ధరాత్రి అంధకారం.

చల్లగా, తెల్లగా, సన్నగా మొదలయిన తుంపర్లు క్రమంగా, కన్నెరికానికి సిద్ధంగా వున్న కన్నెపడుచు కోరికలవలె, వుదృతం కాజొచ్చింది నల్లనిచీకటి చీకటినిదూసుకొని వీచే ఈదురుగాలి నుండి కుండపోత ఉన్నట్లుండి చెవులు తూట్లుపడేలా భయంకరమైన వురుములు కళ్ళుమిరమిట్లు గొలిపేలా మెలికలుతిరిగే మెరుపులు. ప్రళయం ప్రకృతి ఒడిలో విలయ తాండవిస్తోంది,

తెల్లని భవంతి చీకటిలో దెయ్యంవసె నిలుచుంది. రాయలునాటి విజయనగరంవలె ఒకప్పుడు నౌకర్లు, చాకర్లు ఆడ మగ. పిన్నపెద్దలతో కళకళలాడిన ఆభవనం— పసుపుకుంకుమ పోగొట్టుకొన్న పడతి ముఖంవలె వెలవెల బోతోంది.

చీకటిగది గదిలో ఓమూల నులక మంచం. దానిపై మూల్గుతూ, జీవన్మరణ సంఘర్షణలో చిక్కిన ఓ బొమికలగూడు. మంచానికి అతుక్కుపోయి, అప్పుడప్పుడు వచ్చే దగ్గుతెరలు ఆగలేక ఎగిరెగిరి పడుతోంది–చిక్కి శల్యమైపోయిన శరీరం దగ్గినప్పుడెల్లా ఎర్రని రక్తం వెల్లువలుగా నోటినుండి కారుతోంది యవ్వనంలో చక్రంతిప్పి కామోద్రేకంలో కన్నుమిన్ను కానక సంచరించి ధనమదాంధకారంతో మానవతుల మానధనాన్ని వలవన్ని, వెలపెట్టి ఖరీదుచేసి పతితుడై వేడు ఆ పతివ్రతామతల్లుల శాపాలను కడుపార ఆరగిస్తున్నాడు— మునిమాణిక్యాలు!

మావయ్యా!

ఆ భయంకర వాతావరణంలో తియ్యని పిలుపు విషభాండంతో అమృతబిందువు.

నేనే మామయ్యా! లైటు వెలిగించి, తియ్యగా నవ్వుతూ, ఎదురుగా నిలుచుంది డాక్టర్ పార్వతి,

పారు! నీవా? ఆశ్చర్యపోయాడు మాణిక్యాలు.

ఇంతవర్షంలో ఎందుకువచ్చావు,తల్లీ, బాధను వ్యక్తపరచాడు. 'నీకంటె నా ప్రాణం ఖరీదైందా?మావయ్యను బ్రతికించు కోవటానికి వచ్చాను. అంది పార్వతి.

చటుక్కున తలెత్తి చూశాడు, నల్లని ఉంగరాల జుత్తులోంచి వర్షపునీరు జల జల చెక్కిళ్ళ నుముద్దాడి, పలుచని పైట మరుగున నున్న పాలిండ్లపై 'టప్' 'టప్' మంటూ పడి క్రిందకు దూసుకున్నాయి. అలాగె పార్వతి అమాయకముఖాన్ని చూస్తూ వుండిపోయాడు

ఆరె నేను మావయ్యా! నీ మేనకోడలు పార్వతి గుర్తుపట్టలేదేం—అలా చూస్తున్నావు? తమాషా నవ్వింది, చేతిలోని సూదిని నెమ్మదిగా మాణిక్యాలు భుజానికి నెమ్మదిగా గ్రుచ్చి మందును ఎక్కించింది.

అమ్మా అని మాట్లాడాడు మాణిక్యాలు,

ఎవరి అమ్మను తలచుకొంటున్నావు మావయ్యా! సూదిని బయటకు లాగి ప్రక్కన బల్లపై సిరంజిని వుంచుతూ అంది పార్వతి మీ అమ్మనా మా అమ్మనా.

తృళ్ళిపడ్డాడు. తత్తరపాటుతోనవ్వుతూనిలుచున్న పార్వతిని చూశాడు. అకళంకముఖంలో, నిల్లువలె వంపులు తిరిగిన అకన్నులలో, మధురమైనఆదరహాసంలో రాధ మోము గోచరించింది రాధ! రాధ...

## 2

ఊః దారికి అడ్డంలే హుంకరించింది. రాధ ఓ యబ్బో వెకిలిగా నవ్వావు మాణిక్యాలు సింగంవలె గర్జిస్తూన్నావే దారివదిలేదిలేదు. ఏం చేస్తావోచెయ్యి అంటూ మీసం మెలేశాడు మాణిక్యాలు.

ఛీ సిగ్గులేకపోతేసరి ఛీత్కారం చేస్తూఅంది రాధ నాముందేనీప్రతాపం

హూ నీముందేంఖర్మ రోషంతో అన్నాడు మాణిక్యాలు రమ్మనుగోదాలోకి ఎవరొస్తారో చూస్తాను. సున్నంలోని ఎముకలు పిండి చేస్తాను.

చాల్లే! బోడిప్రతాపం వెలగబెడుతున్నావు ఒంటరిగా చిక్కాననీ...

[తరువాయి 22వ పుటలో]

## వెళ్ళొస్తా—

[6వ పుట నుండి]

మాట ముందుకు సాగలేదు. నల్లని కళ్ళలో తెల్లని నీళ్ళు తిరిగాయి

అందుకే కదుటె చిలకా, యింత ప్రేమగా మాట్లాడేది అన్నాడు మాణిక్యాలు,

ప్రేమ నీకా హేళనగా నవ్వింది. రాధ. ఆదొక్కటేతక్కువ నీకు. ధన మదంతో మత్తెక్కి కండబలంతో క్రొవ్వుపట్టి అమాయకులను, అనాధలను మోసగించి, వారి మానాలను ధనానికి ఎరచేసి పశువులా ప్రవర్తించె నీకు ప్రేమ కూడవుందా ఆ పవిత్రమాటను పలికేందుకుకూడ నీకు అర్హతలేదు నీకు. ఆవేశంగా అందిరాధ.

ఓయబ్బో వెకిలిగా పళ్ళికిలించాడు. మాణిక్యాలు పట్నంపంతులయ్యసావాసం పూరకేపోలేదు, అన్ని చిలకపలుకులు, బాగా తీర్చిదిద్దాడు,

చత్ అనవసరంగా వాగక అంది రాధ జగుప్సతో.

వాగనేరాధ నాకు కావలసిందల్లా ... అటుకటుచూసి. వాడిదగ్గరేముంది బూడిద. బతకలేని బడిపంతులు నిన్నేం పలుకుంటాడు. నన్నుకట్టుకొని శిల్కుచీరలతో, నగలతో నింపేస్తాను. ఏమంటావు? ఆశగా అందంగా అమరిన రాధ అవయవాలవంక చూశాడు.

అంతకోపంలోను రాధ కు నవ్వు వచ్చింది

ఎంత అమాయకుడవు అంది రాధ చీరలతో. నగలతో, నన్ను నామాన్ని కొందామనుకున్నావా? అవి నాకుతృణప్రాయాలు. వాటిని పట్నంలోవుండే కోకిల చిలుకలకివ్వు. అరచేతిలో స్వర్గంచూపించి అరక్షణంలోనరకంలో త్రోసేస్తారు నాకుచిరిగిన చింపిర్లేచాలు మహదానందంగా ధరిస్తాను అంతేకాని మాయమాటలకు మాత్రం లొంగను

అబ్బబ్బ అసహనంగా అన్నాడు మాణిక్యాలు నీ సోది నాకర్ధంకాదు. చిన్నప్పటినుండి కలసి మెలసితిరిగాము. నీవంటెనాకు చాలాయిష్టం, పోనీ, నీవు బడిపంతులునేకట్టుకో ఎంత కావాలంటె అంతయిస్తాను, ఒక్కరాత్రికి కన్నెరి...

చెంప "చెళ్"మంది కోమలంగా వున్న రాధముఖం కరుకుదేరిన రౌద్రాకారంతో ఎర్రనయింది.

పసువా అందిరాధ చిన్నప్పటనుండి కలసి తిరిగామనే యింతవరకు సహించాను నోటికి వచ్చినంత ప్రేల్తావా? మళ్ళినాజోలికొచ్చావంటే ఛి నీచుడా గాండ్రించి మాణిక్యాలు ముఖంపై వుమిసి జొన్నచేల కడ్డంగా పరిగెత్తింది

నిశ్చేష్టుడై పోయాడు. మాణిక్యాలు అప్రయత్నంగా చెయ్యి చెంపకు తాకింది. ముఖమంతా ఎంగిలి అవమానంతో కోపంతో ముఖం నల్లబడింది, అహం దెబ్బతింది. పురుషత్వం తలెత్తి చూసింది. పశుత్వంరాక్షసత్వంగా మారింది: ద్వేషం పగ నాగుపాము నాలుకవలె ఎదలో నాట్యం చేశాయి.

## 3

ఏయబ్బో నన్ను కాదని ఎక్కడికి పోతావు ఇల్లుఅలుకగా లేనేపండుగవదుచా నిన్ను సర్వనాశనం చెయ్యకపోతే వీనిపేరు మునిమాణిక్యం కాదు అంటూ పచ్చని పైర్లమధ్య శపథం చేశాడు.

నవమాసాల నిండుచూలాలు రాధ గర్భవతియైన రాధలోని సహజ సౌందర్యం ద్విగుణీకృతమైంది. చూచినవారి కన్ను చెదిరిపోయేలా వుంది ఉపేంద్ర లాధ ఆరవప్రాణం కంటికిరెప్పలా చూసుకొంటున్న రాధను. ప్రసవానికి సిద్ధంగావున్న రాధనుచూస్తూ వుంటె ఉపేంద్ర హృదయం అనిర్వచనీయం ఆనందంతో నిండేది ఎదలో మల్లెలు పూచేవి

కాని

రాధ పట్టుదల, ధైర్యం మాణిక్యాలు హృదయాన్ని తీవ్రంగా గాయపరిచాయి తనకు దక్కకుండాపోయిన అపరంజి రాధను గాంచినపుడెల్లా గుండెలో గునపంతో పొడిచినట్లుండేది అతనిలో అణగారని అహంకారం ప్రతీకారం, విషజ్వాలను వెడల గ్రక్కుతున్నాయి,

అది రాధ జన్మదినం

ఉపేంద్ర కూనిరాగాలు తీస్తు నడుస్తున్నాడు చేతిలో పట్టుచీర మెత్తదనాన్ని స్పృజిస్తూ దానిని ధరించినప్పుడు రాధ ఎంతఅందంగావుంటుందో వూహిస్తూ తన్మయుడై పోయాడు కాళ్ళక్రింద మెత్తని తుంగాయిసుకరజజర మంటోంది.

అకస్మాత్తుగాఆకాశాన్నమబ్బులుఆవరించాయి. నలువైపులనుండి నల్లని మేఘాలు నిలువెత్తున్న అరుముకొన్నాయి జల్లులతో వర్షం మొదలైంది.

త్వరగా యిల్లుచేరుకోవాలి రాధ గాభరా పడుతూంది అనుకుంటూ గబగబ అడుగులువేసేవాడు వేసవిలోనాగుపాము నాలుకవలె పాయలుగా చీలిన తుంగానదిని దాటటానికి యింకా పది నిమిషాలైన పట్టొచ్చు నడుములోతు నీళ్ళలో సర్ సర్ మంటూ సాగిపోతున్నాడు.

అబ్బా బాధాపూరిత [illegible]ందన.

ఉపేంద్రతలపై లావుపాటి దుడ్డుకర్ర పిడుగుల్లాంటి శబ్దాలు చేస్తూ నాట్యమాడింది పుర్రెపగిలిలోపలినుండి చిన్నమెదడు బయటికి వచ్చింది, దాని చుట్టుఎర్రని రక్తనాళాలు అల్లిబిల్లిగా అల్లుకొన్నాయి.

[సశేషం]